
# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

శనివారం / మే 20 / 2023



## మానవత్వమంటే ఇదేనేమో..?

- సింధును రక్షించుకునేందుకు చేయూత
- స్వచ్ఛందంగా స్పందిస్తున్న ప్రజలు
- సింధు వైద్యానికి రూ.10లక్షలు ఖర్చు అయ్యే అవకాశం
- 8లక్షల వరకు ఆర్థిక సహాయం చేసిన ప్రజలు
- ఇంకా సహాయం చేయాలని కోరుతున్న ధర్మతండా యువత

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఇది కదా నిజమైన మానవత్వం అంటే.. ఓ నిరుపేద బిడ్డ అపదలో ఉందని సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కు వందల మంది స్పందించడం మనుషుల మానవత్వానికి.. మంచితనానికి నిదర్శనం.. బిడ్డను కాపాడకునేందుకు మేము సైతం అంటూ యావత్తు తెలుగు ప్రజలు స్పందించి చేయూతనందిస్తున్నారు. 'చేయూతనందించండి.. సంధ్యను కాపాడండి' అంటూ ఓ మేసేజీని సోషల్ మీడియా కేంద్రంగా పోస్ట్ చేయడంతో ఆమెను కాపాడుకునేందుకు జనం కదిలారు.. ఎవరికివారు చేతనైన సహాయం చేస్తూ ఆ బిడ్డ బ్రతికిరావాలని కోరుకుంటున్నారు ప్రజలు.. ఎవరు అడగకుండానే యువత పెట్టిన పోస్ట్ కు స్పందించిన జనం ఎవరు ఊహించని విధంగా స్పందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ యువతి కోసం

మిగతా 2లో..




# జోష్‌లో ఖమ్మం జర్నలిస్టులు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

## ఒక్క అడుగు దూరంలో ఇండ్ల స్థలాలు

- ఇండ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ అమోదంతో సంబరాల్లో విలేకర్లు
- సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నజిల్లా జర్నలిస్టులు
- అదే జరిగితే ఏళ్ల తరబడి ఎదురుచూపులకు ఫుల్ స్టాఫ్ పడే అవకాశం

ఏన్నో ఏళ్ల కల.. వేయ్యికండ్లతో ఏళ్లతరబడి ఎదురుచూపులో.. అదిగో..ఇదిగో అనడం తప్ప..అచరణలోకి సాధ్యం కాని దుస్థితి.. ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేస్తున్న సమయంలో తాత్కాలిక అనందాలకు నెలవుగా మాటల గారడితో మాయచేసింద్రు తప్ప ఏనాడు జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించలేదు.. గత ప్రభుత్వాలు స్థలాలిచ్చినప్పటికి కోర్టుల చుట్టు తిరగలేక వదిలేసుకున్న పరిస్థితి.. ఏళ్ల తరబడి పోరాటాలు.. ఉద్యమాలు.. హామిలు అంతలోనే మర్చిపోవటాలు.. ఇదంతా చూసిచూసి, వినివిని వేసారిపోయిన జర్నలిస్టులు ఇక ఇండ్ల స్థలాల సమస్య అటుకెక్కినట్లేనని భావించారు.. ఉద్యమాలను వదిలేశారు.. పోరాటాలను విరమించారు.. వినతిపత్రాలకే పరిమితమైయ్యారు.. ఇంతలో ఉన్నట్లుండి చిరు ఆశ చిగురించింది సీఎం ఖమ్మం పర్యటన ద్వారా.. ఇండ్ల స్థలాలు సార్ అంటూ మొత్తుకున్న జర్నలిస్టులకు తీపికబురును అందించిన సీఎం కేసీఆర్ ఫీల్డ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..

వివరాలు 02లో..

# రూ.2వేల నోట్ రద్దు

- సంచలన ప్రకటన చేసిన ఆర్బీఐ
- రూ.2వేల నోట్లను ఉపసంహరించుకున్నఆర్ బీఐ..?
- మంచినిర్ణయం అని అంటున్న వాణిజ్య ఎనాలసిస్ట్ లు, రాజకీయ విశ్లేషకులు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)




ఆర్బీఐ సంచనల ప్రకటన చేసింది.. నోట్ల రద్దుతో దేశవ్యాప్తంగా సంచలన ప్రకటన చేసిన ఆర్ బీఐ ఇప్పుడు మరోసారి అర్థిక మహారాజు గుండెల్లో పరుగెత్తే ప్రకటన చేసింది.. నోట్ల రద్దు సమయంలో ఉన్నఫలంగా పరిగణంలోకి తీసుకున్న ఆర్బీఐ దేశ వ్యాప్తంగా సర్క్యులేషన్ చేసింది. ప్రస్తుతం ఆ నోట్లను పూర్తిగా ఉపసంహరించుకున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్ బీఐ) అధికారికంగా ప్రకటన చేసింది. ఇప్పటికే రూ.2వేల నోట్లను ప్రింటింగ్ ఆపినట్లుగా తెలుస్తోంది. ఎక్కడ కూడా రెండు వేల నోట్లు చెలామణిలో లేవు..చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. అయితే రెండువేల నోటు ఉపసంహరణ వల్ల ఎవరికి ఇబ్బంది ఉండదని ఆర్బీఐ ప్రకటించింది. ఉన్న డబ్బులను డిపాజిట్ చేసుకోవచ్చని చెప్పింది.

2లో..



# ప్రతి నెల రూ.4000 నిరుద్యోగ భృతి చెల్లింపు

## నిరుద్యోగులకు అండగా ఉంటాం

### హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని

(సత్తుపల్లి-విజయంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కచ్చితంగా ప్రతి నిరుద్యోగికి ప్రతినెల రూ.4000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ హామినిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 46వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సత్తుపల్లి మండలంలోని తుంబూరు, తాళ్ళమడ గ్రామాల్లో ప్రజలు

6లో..

# జోష్‌లో ఖమ్మం జర్నలిస్టులు

**వేదికపై చేసిన ప్రకటనకు అనుగుణంగా ఖమ్మంలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం, ఏకంగా కేబినెట్ ఆమోదింపజేసీ జర్నలిస్టుల మదిలో చిరుఆశలను రేకిత్తించే ప్రయత్నం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయం ఒక్క అడుగు దూరంలోనే ఉంది.. ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణి చేసే ప్రక్రీయకు కేవలం ఒక్క అడుగుదూరంలోనే ఉంది. ఆ అడుగు దూరం పూర్తి అయితే కచ్చితంగా జర్నలిస్టులు ఎన్నో ఏళ్ల నుంచి చూస్తున్న ఎదురుచూపులకు ఫుల్ స్టాఫ్ పడే అవకాశం ఉంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే**

ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి అడుగుదూరం మాత్రమే మిగిలింది. గత 25 ఏళ్ల నుంచి ఇండ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళనలు చేశారు. ధర్నాలు, దీక్షలు చేశారు. బంద్ పాటించారు. నిరహర, నిరవదిక దీక్షలు చేశారు. అయినప్పటికి అప్పటి ప్రభుత్వాలు ఇస్తామంటూనే నాన్చుడూ దోరణి అవలంభించాయి. కొన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వగ అక్కడ చాలా చోట్ల కోర్టు కేసులు అధికమైయ్యాయి. ఈ క్రమంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య సుప్రీం కోర్టుకు చేరింది. అక్కడ స్టే విధించడంతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ప్రక్రీయ పూర్తిగా నిలిచిపోయింది. సమైఖ్యాంధ్రలో పెద్ద ఎత్తున ధర్నాలు చేసిన జర్నలిస్టులు, రాష్ట్ర విడిపోయి తెలంగాణ ఏర్పడిన అనంతరం కూడా జర్నలిస్టులో పోరాటం తప్పలేదు. సీఎం కేసీఆర్ అనేక మీటింగ్ లలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఉన్నప్పటికి కోర్టులో కేసులు ఉండటం వల్ల ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. దీంతో జర్నలిస్టులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఇంతలో..?

## జర్నలిస్టుల భవిష్యత్‌ను మార్చిన సీజేఐ

జర్నలిస్టులకు ఇండ్ల స్థళాలు ఇవ్వాలని పోరాటం చేస్తుండగా, ప్రభుత్వాలకు ఇవ్వాలని ఉన్నప్పటికి కోర్టులో కేసులున్నాయని తప్పించుకుంటున్న పరిస్థితి ఉంది. అయితే చావు దశకు చేరుకున్న దశలో ఎగిరి గంతేసినట్లుగా తెలుగు వాధి చీఫ్ జస్టీస్ రమణ దేశంలోని జర్నలిస్టులందరి భవిష్యత్ ను మార్చేశారు. ఆయన ఒక్క నిర్ణయంతో జర్నలిస్టుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందనే చెప్పాలి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వోచ్చని చీఫ్ జస్టిస్ రమణ అతని పదవి విరమణ సమయం కంటే ముందుగా సుప్రీంకోర్టులో తీర్పు ఇచ్చి సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీంతో 'జర్నలిస్టుల పితామహుడిగా' మారిపోయారు జస్టిస్ రమణ. ఆయన నిర్ణయం అనంతరం తెలంగాణలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ప్రక్రీయ షూరు అయినప్పటికి ఖమ్మం జిల్లాలో నెలల తరబడి పెండింగ్ అవుతూ వస్తున్నాయి. చివరికి..?

## సీఎం ఆధ్వర్యంలో క్యాబినెట్ అమోదం

ఖమ్మం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన మాట నిలుపుకున్నారు. ఇప్పటికే ఖమ్మం నగర జర్నలిస్ట్ లకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ హామీ మేరకు 5ఎకరాల్లో జర్నలిస్ట్ లకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది. 5 ఎకరాలు స్థలం సరిపోదని, అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఅర్ ని కోరిన స్థానిక ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నేడు హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఅర్ ఆమోదం తెలిపారు. ఇప్పటికే స్థలం గుర్తించామని, ప్రతి జర్నలిస్టుకూ 200 గజాలు ఇవ్వనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పని చేసే జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు పంపిణీ చేస్తామన్నారు.

## మాట నిలుపుకున్న మంత్రి పువ్వాడ

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందిస్తానని నాడు చెప్పిన మాటను ఆచరణ సాధ్యం చేసి చూపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, 20 ఏండ్ల జర్నలిస్టుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో సీఎం కేసీఆర్ ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తాననే మాటను నిలబెట్టుకున్నది. మాట ఇస్తే మనమతిప్పని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి జర్నలిస్టుల పక్షాన నిలిచారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణల కృషి మేరకు ఇండ్లస్థలాల ప్రక్రియ కు ప్రభుత్వ ఆమోదం లభించింది.

## జోష్‌లో జర్నలిస్టులు..పాలాభిషేకాలు..

## ధన్యవాదాలు చెబుతున్న జర్నలిస్టులు

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇచ్చేందుకు గా23 ఎకరాల ఎన్ఎస్పీ స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గం అమోదించడంతో ఖమ్మం జిల్లా జర్నలిస్టులు జోష్ లో ఉన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను పంపిణి చేసే ప్రక్రీయను షూరు చేయడంతో ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంతోషంతో ఊగిపోతున్నారు. ఇక మాకు ఇండ్ల స్థలాలు వచ్చినట్లేనని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మంత్రి తన్నీరు హారీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తుండగా, సీఎంకు, మంత్రులకు జర్నలిస్ సంఘాల నాయకులు, జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చూద్దాం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తారా..? ఎప్పటిలోపు ప్రక్రీయను పూర్తి చేస్తారో..? జర్నలిస్టు 25ఏళ్ల సుదీర్ఘ కళ ఎప్పుడు నేరవేరుతుందో వేచి చూడాల్సిందే..?

---

# రూ.2వేల నోట్ రద్దు

**మొదటి పేజీ తరువాయి..**

దీంతో ఒక్క సారిగా దేశవ్యాప్తంగా అలజడి మొదలైంది. ఈ నిర్ణయంతో పేదవారికి ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికి అర్థిక మహారాజులకు మాత్రం ఇది కొంత ఇబ్బందికరమైన ప్రకటనే అని చెప్పాలి.. పూర్తి వివరాల్లోకి వెళ్తే బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2016లో నోట్ల రద్దు ప్రకటన చేసింది. దీనికి ఆర్బీఐ కూడా అమోదించింది. దీంతో ఉన్నఫలంగా రూ.2000ల నోట్ ను నవంబర్ 10, 2016లో ప్రవేశపరిచారు. మహాత్మగాంధీ బొమ్మతో మూడు కలర్లతో ఈ నోట్ ను ప్రింట్ చేసిన ఆర్బీఐ ఆ తరువాత చాలా స్వల్పంగా ప్రింట్ చేస్తూ వస్తోంది. ఇప్పుడు ప్రస్తుతం రూ.2వేల నోట్లు చెలామణి విషయంలో కొంత జాప్యం జరుగుతూనే ఉంది. అయితే రెండువేల నోట్ వచ్చిన తరువాత అవినీతి పెరిగింది. ఎన్నికల్లో ఖర్చులు పెరిగాయి.. ఓటుకు రూ.2వేలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే కేంద్రప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి.

**సంచలన ప్రకటన చేసిన ఆర్బీఐ**

రెండువేల రూపాయల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఇండియా ప్రకటించింది. మే 20 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రజలందరు ఎవరు ఇబ్బంది పడోద్దని, సెప్టెంబర్ 30లోపు బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవచ్చని ప్రకటించారు. పది నోట్లను డిపాజిట్ చేసుకునే అవకాశం ఇస్తున్నామని, బ్యాంకుల్లోకి వెళ్లి డిపాజిట్ చేసుకోవచ్చన్నారు. దీంతో ప్రజలేవ్వరు ఇబ్బందులు పడే అవకాశం లేదు. కానీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.. ఇందులో నల్ల దనాన్ని బయటకు తీసే ప్రక్రీయ కూడా ఉందని రాజకీయ , వాణిజ్య విశ్లేషకులు చెబుతున్నారు. అయితే 2వేల నోట్ల రద్దు ప్రక్రీయ చాలా మంచిదని, పేదవారికి న్యాయం చేసినట్లు ఉంటుందని, అవినీతి, అక్రమాలను తగ్గించే అవకాశం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

---

# మానవత్వమంటే ఇదేనేమో..?

యువకులు పడుతున్న ఆరాటానికి ప్రజలు స్వచ్ఛందంగా చేయూతనందిస్తున్నారు.. చేయ్యిచెయ్యి కలిపి సంధ్యకు మెరుగైన వైద్యానికి దారి చూపుతున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన జర్పుల పరుశురామ్ కుమారుడు సందీఫ్, కుమార్తే సంధ్య, ఆయన బావ కుమార్తే హరిత ఎంసెట్ పరీక్ష రాసి తిరిగి ఇంటికి వస్తుండగా కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సందీఫ్ అక్కడిక్కడే చనిపోయాడు. సంధ్య, హరిత ఇద్దరికి గాయాలు కాగా వారిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంధ్య పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. బ్రెయిన్ లో బ్లెడ్ ప్లాట్ అవుతుండటంతో పరిస్థితి విషమించినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో ఎంతఖర్చైన పర్వాలేదు రక్షించండి అంటూ ధర్మతండాకు చెందిన యువత, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వేడుకున్నారు. దీంతో మెరుగైన వైద్యాన్ని అందించగా, ఆమె కొంత మేరకు కోలుకుంది. అయితే పూర్తి స్థాయిలో కోలుకునేందుకు సుమారు రూ.10లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు చేప్పడంతో తల్లిదండ్రులు నిర్ఘాంతమైయ్యారు. ఒక వైపు కొడుకు మరణించడం, మరో వైపు కూతురు ధీనాస్థితిలో పడిపోవడం, వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ధర్మతండాకు చెందిన యువత కదిలారు. మేమున్నామంటూ ముందుకు వచ్చారు. కూసుమంచి మండల కేంద్రంలో, స్నేహితులు, బందువులకు పోన్ల ద్వారా మాట్లాడి అర్థిక చేయూతనందించాలని కోరుతున్నారు. నాయకులను, ప్రజాప్రతినిధులను కలిసి అర్థిక చేయూతనందించాలని కోరుతున్నారు. అంతే కాకుండా అర్థిక సహాయం కోసం సోషల్ మీడియా వేదికను వాడుకున్నారు. సంఘటనలో జరిగిన సన్నివేశాన్ని, అలాగే వారి పరిస్థితిని గ్రూపులో పోస్ట్ చేశారు. దీంతో వందలాధి మంది జనం స్పందించారు. వారికి చేతనైన సహాయం చేశారు. 100 నుంచి లక్ష వరకు సహాయం చేస్తున్నారు. గ్రూపులో పెట్టిన గుగుల్, పోన్ ఫే నెంబర్ కు డబ్బులను పంపిస్తున్నారు. సుమారు ఇప్పటి వరకు రూ.8లక్షల వరకు వసూళ్లు అయినట్లు యువకులు తెలిపారు. ఇంకా సుమారు రూ.2లక్షలు కావాల్సి ఉంది. తద్వారా ఇంకా మెరుగైన వైద్యం దొరికే అవకాశం ఉంది. అందుకే..

**చేయూతనందించండి.. సంధ్యను కాపాడండి..**

మీటింగ్‌ల కోసం.. జనంతరలించేందుకు.. పార్టీలకు.. పంక్షన్లకు.. వివాహాలకు.. దోస్తుల కోసం మందు, విందు పార్టీలు చేస్తాం.. రాజకీయాల కోసం లక్షలను ఖర్చు చేస్తాం.. చదువులకు, ఆసుపత్రులకు లక్షలు ఖర్చు చేస్తాం.. ఏది కూడా తిరిగి వచ్చే ఖర్చు కాదు.. కానీ ఓ ఆడబిడ్డ.. మన ఆడబిడ్డ చావుబతుకుల నడుమ చికిత్స పొందుతుంది. ఆమెను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంది.. ముఖ్యంగా తెలుగు ప్రజలపై ఉంది.. మంచి ర్యాంకులతో చదువుకుంటున్న యువతి నేడు అస్తిత్వంగా బెడ్‌పై ఉంది.. ఆమెకు పునర్జీవం పోయాలంటే మనమంతా స్పందించాలి.. చేతనైన సహాయం అందించాలి.. ఇది భారం కాదు.. బాధ్యత.. సాటి మనిషిని కాపాడుకునే బాధ్యత.. మన హక్కు కూడా.. ఎందుకు ఇలా రాస్తున్నామంటే.. ఎన్నో చోట్ల.. ఎంతో ఖర్చు చేశాం.. ఒక రోజు సినిమాకు వెళ్లలేదనుకుంటే 500 ఖర్చుమిగులుతాయి.. ఒక్క రోజు తాగలేదు అనుకుంటే రూ.500 మిగులుతాయి.. మీరు రోజువారిగా చేసే ఖర్చు ఒక్కటి ఆపి ఆ పాప వైద్యానికి పంపించినా ఆమె తిరిగి మనమద్య నడుస్తూ సంతోషంగా జీవిస్తుంది. ఒక్క సారి ఆలోచించండి.. సహాయం చేయండి.. చేయూతనందించండి.. సంధ్య వైద్యానికి సహాకరించండి.. మా వంతుగా సహాయం చేశాం.. ఇక మిగిలింది మీ వంతే..? ముఖ్యంగా రాజకీయ నాయకులు అందరు స్పందించండి.. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఉన్న రాజకీయ నాయకులు, బల నిరూపణ కోసం భారీగా ఖర్చులు చేసే నాయకులు స్పందించండి.. జనం తరలించేందుకు బలనిరూపణ కాదు.. నిరుపేద యువతిని కాపాడుకునే విషయంలో ముందం డండి.. ఈ విలేకరి, ఈ పత్రిక ఎందుకు ఇలా రాస్తుందని ప్రశ్నించిన, మమ్మల్ని తిట్టుకున్న పర్వాలేదు.. ఆడబిడ్డ బ్రతికితే చాలు.. అదే మాకు కొండంత ఆనందం.. సహాయం చేసేవారందరికి విజయం పత్రిక తరుపున చేతులెత్తి దండం పెడుతున్నాం. చేసేవారు ఆలోచించకుండా చేయండి.. ఎంతో మంది సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.. ప్రతి నెల సంపాధించే దానిలో కేవలం 5శాతం మాత్రమే ఆ పాప వైద్యానికి అందించండి.. దాతలు సహాయం చేయదలచిన వారు ఫోన్ పే / గూగుల్ పే నెంబరు:-8464959258 (జర్పుల రాజ సింధు అన్నయ్య) ధన్యవాదాలు.

# దళితులను మోసం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

- అతి త్వరలో ఖమ్మంలో జరగబోయే పాదయాత్ర ముగింపుసభకు భారీగా జనం తరలిరావాలి
- జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను సన్మానించిన ఎస్సీసెల్ కమిటీ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

దేశంలో దళితులను మోసం చేసిన ఏకైక సీఎం ఎవరైనా ఉన్నారంటే అది సీఎం కేసీఆర్ మాత్రమేనని, దళితులు సీఎం కేసీఆర్ మాయమాటల గారడీలో పడ్డారని, త్వరగా తెరుకుని సీఎం కేసీఆర్‌ను బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారని జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను అనేక విధాలుగా మోసం చేసి దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటుంది తప్ప ఏమీ చేయలేదు, దళితులకు న్యాయం జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే. అనేక సంక్షేమ కార్యక్రమాలు కానీయండి అభివృద్ధి కార్యక్రమాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఇందిరమ్మ ఇల్లులు గాని ఫీజు రియంబర్స్మెంట్ గాని ఇంక అనేక విధాలుగా దళితులకు భూమిని పంచి పట్టాలిచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని కాబట్టి కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితుల పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. మరి ముఖ్యంగా జూన్ నెల రెండో వారం లో పీపుల్స్ మార్చ్ పేరుతో మండుటెండలను సైతం లెక్క చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఈ సవంత్సరాల కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ తెలంగాణ ప్రజలను జాగృతం చేయడానికి సిఎల్పీ నాయకులు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర అదిలాబాద్ నుండి మొదలై ఖమ్మం జిల్లాలో ముగుస్తున్నది. కావున ముగింపు సభ ఖమ్మం జిల్లాలో భారీ జన సమీకరణ చేసి ఖమ్మం జిల్లా చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయడానికి దళిత కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కూడా కష్టపడి పని చేసి ఆ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రెండోసారి డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన పువ్వాలా దుర్గాప్రసాద్ గారిని జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ చైర్మన్లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పువ్వాళ్ల ఎంపిక పట్ల హర్షం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ తిరిగి రెండవ సారి ఎన్నికవటం పట్ల ఖమ్మం జిల్లా ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొనే సమయంలో జిల్లా పార్టీనీ సమర్థవంతంగా నడిపించి అందరినీ ఎకతాటి పై నిలిపినందుకు ఆయన సమర్ధతను గుర్తించి రాష్ట్ర పార్టీ మరొక సారి అవకాశం ఇవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్నా, పెద్దా, తారతమ్యం లేకుండా ప్రతి కార్యకర్తను పలకరించి వారి సమస్యలు అడిగి మరి తెలుసుకుని పరిష్కరించే విధానమే ఆయన పని తనానికి గీటురాయిగా నిలుస్తుంది. పీసీసీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి పార్టీనీ జిల్లాలో బలమైన శక్తిగా నిలిపారు. అధికారపార్టీ అరాచకాలు అక్రమాలు, దౌర్జన్యాలను ప్రతిఘటించి పోరాడటం లో మడమ తిప్పని నైజం దుర్గాదని జిల్లా లో అనేక ధర్నాలు,రాస్తారోకోలు, ప్రజా వ్యతిరేక కార్య కలాపలపై ప్రజల పక్షాన పోరాటం చేసిన చరిత్ర పువ్వళ్ళ దని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం పూల 4బోకెను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నగర నాయకులందరూ పాల్గొన్నారు.

## 21న మంత్రి అజయ్‌కు కృతజ్ఞత సభ

(ఖమ్మం-విజయంన్యూస్):

ఇండ్ల స్థలాల సాధన కోసం విరామం లేకుండా కృషి చేసి రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 23 ఎకరాల స్థలాన్ని కేటాయింపజేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జర్నలిస్టుల పక్షపాతి.. పువ్వాడ అజయ్ కుమార్ ఈనెల 21న కృతజ్ఞత పూర్వక అభినందన సభను నిర్వహిస్తున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజేయు) నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మంజిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ సభ జరుగుతుందని వారు తెలిపారు. సభలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవుల శ్రీనివాస్, కనకం సైదులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సభను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పాపారావు, శ్రీనివాస్ కోరారు.

# పుష్ప తరహాలో టేకు కలప స్మగ్లింగ్..



**లారీని పట్టుకున్న అటవీ అధికారులు**

**పరారీలో డ్రైవర్**

ములుగు/నూగురు వెంకటాపురం/మే19(విజయం న్యూస్):

పుష్ప సినిమాలో కథానాయకుడు అధికారుల కళ్ళుగప్పి ఎర్రచందనాన్ని తరలించడంలో విభిన్న మార్గాలను ఎంచుకొని అక్రమ వ్యాపారాన్ని సాఫీగా కొనసాగిస్తుంటాడు. అలాంటి సంఘటన ములుగు జిల్లా, వాజేడు మండలం, చతిష్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం చోటు చేసుకుంది. సుమారు 5 లక్షల రూపాయలు విలువచేసే టేకు కలపను ముందుగానే లారీలో అమర్చి, అనుమానం రాకుండా అనుకున్న ప్లాన్ ప్రకారం వాటిపై ఇసుకను నింపి తరలిస్తున్న క్రమంలో అటవీ అధికారుల వలకు చిక్కారు. ముందుగానే అందిన సమాచారంతో పలుచోట్ల మాటేసిన అధికారుల చర నుండి తప్పించుకునేందుకు టేకులగూడెం అటవీ ప్రాంగణంలో సేద తీరుతున్న వాహనాన్ని గుర్తించి అటవీ నిఘా బృందం పట్టుకున్నారు. అటవీ అధికారులను గమనించిన లారీ డ్రైవర్ వాహనాన్ని విడిచి పరారైనట్లు అటవీ రేంజ్ అధికారి చంద్రమౌళి తెలిపారు. పట్టుకున్న వాహనాన్ని వెంకటాపురం రేంజ్ కార్యాలయానికి అధికారులు తరలించారు. లారీ పట్టుబడ్డ ప్రాంతం కృష్ణాపురం సెక్షన్ పరిధిలో కేసు నమోదు చేసినట్లు మీడియాకు తెలిపారు. వెంకటాపురం, వాజేడు మండలాలలో ఇసుక లారీలు అధికంగా ప్రయాణిస్తుండడం చేత ఎవరికి అనుమానం కలగదనే దుండగుల ఆలోచనను అటవీ నిఘా బృందం చెక్ పెట్టడంతో పలువురు అధికారుల పనితీరును ప్రశంసిస్తున్నారు. టేకు స్మగ్లింగ్ ను చూసిన ప్రజలు పుష్ప సినిమాను యాది చేస్తుందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనాప్పటికీ సినిమాల ప్రభావం నిజ జీవితంలో పడుతుందనడంలో ఇటువంటి సంఘటనలే నిదర్శనంగా మారుతున్నాయి. ముందు ముందు ఇలాంటి అక్రమాలు జరుగుతాయో లేదో వేచి చూడాల్సిందే.

## రేపు ఖమ్మంలో పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 21న ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ వెనుక గల ఖాళీ స్థలంలో జరిగే ఈ సమ్మేళనానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. కావున ఖమ్మం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు వేలాదిగా తరలివచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



# సుందరయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

**సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యుడు కృష్ణారెడ్డి**

**ములుగు/నూగురు**

**వెంకటాపురం/మే19(విజయం న్యూస్):**



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలో రహదారులు భవనాలు విశ్రాంతి భవనం ప్రాంగణంలో అమరజీవి సుందరయ్య 38వ వర్ధంతి సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సిపిఎం పార్టీని నిర్మించుటలో సుందరయ్య ముఖ్యులన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్మించారని గుర్తు చేశారు. పేదల కోసం నిరంతరం ఉద్యమాలు చేసారని సేవలను కొనియాడారు. పార్లమెంట్ నేతగా గుర్తింపు పొంది నూతన చట్టాలు చేయుటలో కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడి సిద్ధాంతాలను పాటిస్తూ, ఆశయాల దిశగా పయనించాలని కోరారు. దళితులు, గిరిజనుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ,రత్నం, రాజేందర్ ,లక్ష్మయ్య,వంక రాములు ,గఫూర్, వాజేడు, వెంకటాపురం మండలాల కార్యదర్శులు కొప్పుల రఘుపతి, కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, ముఖ్య నాయకులు చిట్టెం ఆదినారాయ ణ, కట్ల నరసింహాచారి తదితరులున్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

**సుందరయ్య ఆశయాల సాధనకై ఉద్యమిస్తామని నినాదిస్తూ భారీ ప్రదర్శన**

**(ఖమ్మం-విజయం న్యూస్):**



మార్క్సిస్టుగా అన్ని కొణాలలో ఆదర్శ వంతమైన జీవితం గడిపిన సుందరయ్య నేటి తరానికి నిరంతర స్ఫూర్తి ప్రధాత అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక సిపిఎం త్రీ టౌన్ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమం కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై పార్టీ జెండా ను యర్రా శ్రీకాంత్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి గాంధీ చౌక్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ బాల్యంలో వివక్షత పైన పోరాడడంలో, సంఘాలు నిర్మించడంలో, కార్మిక కూలి పోరాటాలు జరపడంలో, దక్షిణ భారతదేశమంతటా పార్టీని నిర్మించడంలోనూ, తన యావదాస్తిని పేద ప్రజలకు దానం చేయడంలోనూ, పార్టీలో చీలిక ఏర్పడిన సందర్భంగా సరైన మార్క్సిస్టు దృక్పథంతో పార్టీని నిలబడడంలోనూ, అసెంబ్లీలోనూ పార్లమెంటులోనూ అత్యున్నత ప్రమాణాలతో ప్రజా సమస్యల పట్ల చర్చలు చేయడంలోనూ, తన వ్యక్తిగత జీవితంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించడంలోనూ, సమస్యల పట్ల నికరమైన అధ్యయనంతోనూ, ఆడంబరాలు లేకుండా నిరాడంబర జీవితాన్ని గడపడంలోనూ, ప్రతిపక్షాలు సైతం గర్వించ తగ్గిస్థాయిలో తన జీవితంలో అన్ని కోణాలలో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి నిరంతర స్ఫూర్తి ప్రదాత అని ఆయన కొనియాడారు. పార్టీని వర్గదృష్టితో నిరంతరం ముందుకు తీసుకెళ్లడానికి సుందరయ్య స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తుశాకుల లింగయ్య, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ సైదులు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకటరావు, కార్యదర్శివర్గ సభ్యులు బండారు వీరబాబు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, షేక్ ఇమామ్ మండల నాయకులు రంగు హనుమంత చారి, నాయిని నరసింహారావు, గబ్బెటి పుల్లయ్య, చీకటి మల్ల శ్రీను, షేక్ ఖాసిం, నాయకులు జీవి చౌదరి, జి పున్నయ్య, భూక్య సుభద్ర, హెచ్ పేరయ్య, మీనాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రజాదరణ పొందిన నేతగా బీపీ నాయక్



## సర్వేలలో మొదటి స్థానంలో బీపీ నాయక్

**తల్లాడ మే19 (విజయం న్యూస్)**

ప్రజా ఆమోదంతో వైరా నియోజక వర్గంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా బిపి నాయక్ నిలిచారు. టెక్ ఇన్ఫో ఆధారిత స్మార్ట్ పోల్స్ కన్సల్టింగ్ సంస్థ చేపట్టిన సర్వేలో వైరా నియోజకవర్గానికి ఎవరు ఎమ్మెల్యేగా ఉంటే బాగుంటుంది? అన్న ప్రశ్న కు అనూహ్యంగా లోకల్ లీడర్ అప్రూవల్ రేటి ంగ్స్‌లో ఉన్నత విద్యావంతుడు, స్థానికుడు, పటిష్టమైన నాయకుడిగా బీపీ నాయక్ అన్న విషయం వెల్లడైంది. తాజా రేటింగ్ ప్రకారం పాపులారిటీ విషయంలో యువనేత బీపీ నాయక్‌ను యువకులు, మహిళలు ,మేధావి వర్గం బీపీ నాయక్‌కు మద్దతుగా నిలిచారు. మాజీ శాసనసభ్యులను వెనక్కి వేసి ముందంజలో ఉన్నారు.



# మండుతున్న ఎండలతో జనం విలవిల

**ఏన్కూరు మే19(విజయం న్యూస్)**

బానుడు భగభగమంటున్నాడు మండుతున్న ఎండలతో జనం విలవిలలాడి పోతున్నారు. నిప్పుల కొలిమిలా మారిపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకుఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం వేళ ప్రజలు ఇళ్ళకే పరిమితమవడంతో రోడ్లన్నీ నిర్మానుషంగామారిపోతున్నాయి. దీనికి తోడు వడగాలులతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. బయటకు వెళ్లాలంటే నే జనం భయపడి పోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారింది. పశువులు పక్షులు సైతం విలవిలలాడుతున్నాయి. పలువురు వడదెబ్బకు గురైఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే రోహిణి కార్తెలో ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జూన్ 5,6 తేదీలలో జరుగు పివైఎల్ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఏ రాజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**(కూసుమంచి-విజయంన్యూస్)**



పివైఎల్ మహాసభనా జుజ్జులరావుపేటలో జరిగింది. ఈ సభకి ఏ రాజేందర్ పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నేడు ఉద్యోగాలు ఇవ్వటంలో విఫలమైందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి కనీసం ఉద్యోగాల గురించి మాట్లాడటం లేదని, ఉపాధి కల్పనలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి హిందుత్వ పాసిజం పెంచుతుంది. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కూడా నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదమును గాలిలో మేడలు కడుతున్నాడు తప్ప నిరుద్యోగులతో ఆడుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకునే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జూన్ 5,6 తేదీలలో జరుగు పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యువతరాన్ని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మోకాళ్ళ రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి మండల కార్యదర్శి కే సురేష్ మాట్లాడారు. అనంతరం కూసుమంచి పివైఎల్ మండల కమిటీని మహాసభ ఎన్నుకున్నది. అధ్యక్షులు గాదాట్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఏనుగుల సుధాకర్‌తో పాటు 9 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కార్య క్రమంలో కూసుమంచి పివైఎల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాట్ల నాగేశ్వరరావు, ఏనుగుల సుధాకర్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కల్పన, డి నాగేష్, గిరి, వెంకన్న, జిల్లపల్లి సురేష్, వేణు, వెంకటేష్, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలం మృతి..విషాదం

## ఘనంగా విడ్కోలు పలికిన పోలీసులు

## పోలీస్ లాంఛనాలతో పూనమ్ అంత్యక్రియలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

2010వ సంవత్సరం నుంచి పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పూనమ్ అనే పోలీస్ జాగిలం శుక్రవారం తుది శ్వాస విడిచింది. 13 ఏళ్ల పూనమ్ పోలీస్ శాఖలో అనేక క్లిష్టమైన కేసులను ఛేదించడంలో కీలక భూమిక పోషించింది. ఈ క్రమంలో పూనమ్ మృతితో పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటు చేసుకోగా శుక్రవారం నాడు పోలీస్ కమిషనర్ విష్ణు యస్ .వారియర్ పోలీసులు పోలీస్ లాంఛనాల పూనమ్ అంత్యక్రియలు నిర్వహించారు. పూనమ్ అనే ఈ ఫిమేల్ పోలీసు జాగిలం 2010లో పోలీస్ ఫోర్స్ లో చేరింది .శిక్షణలోనే గోల్డ్ మెడల్ సాధించింది. 2011లో చర్ల కూబింగ్ ఆపరేషన్‌లో నాలుగు మందు పాత్రలను వెలికితీసింది. 2014లో భద్రాచలం బస్టాండులో పేలుడు పదార్థాలను కనుగొన్నది. పోలీస్ ఆర్సీ కోర్సులో నలుగు బంగారు పతకాలు సాధించిన ఘనత పూనమ్‌కు వుంది. ప్రాథమిక కోర్సును పూర్తి చేసింది. పోలీసు జాగిలాలకు ఇచ్చే ప్రాథమిక కోర్సు కోసం శిక్షణ సమయంలో పూనమ్ మెదటి స్థానంలో నిలిచిందని డాగ్ హ్యాండ్లర్ షేక్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఆర్‌ఐలు రవి, శ్రీనివాస్ ,తిరుపతి, శ్రీశైలం పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో అసెంబ్లీలో అడుగు పెడతాం

**ఏన్కూరు మే 19 (విజయం న్యూస్)**



దేశ వ్యాప్తంగా ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ పార్టీలో బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతుందని అమరవీరుల స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ అడుగుపెడతామని అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రజలందరూ కలసి రావాలని ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం కోరారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ సిపిఎం తిమ్మారావుపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చిత్రపటానికి పూలమాల ఎసి నీవాళ్లు అర్పించారు ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ..పుచ్చలపల్లి సుందరయ్య పేదల కార్మిక మహిళల పక్షాన ప్రజాసంఘాలు నిర్మించి దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం కృషిచేసి చట్టసభల్లో పార్లమెంటు అసెంబ్లీలలో ప్రజల పక్షాన పోరాడి అనేక చట్టాలను రూపకల్పన చేయించారని గుర్తు చేశారు దళితులు పేదల పట్ల సాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు లేకపోవడంతో దేశానికి తీవ్రమైన ప్రమాదం వచ్చిందని వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని గద్దె దించి లౌకిక ప్రజాస్వామ్య ప్రగతిశీల భావజాలం కలిగిన శక్తులతో కలిసి భారత రాజ్యాంగాన్ని ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు సుందరయ్య గారు భూ పంపిణీ చేపట్టాలని చేపట్టిన ఉద్యమ ఫలితమే భూ సంస్కరణ చట్టం వచ్చిందని నేడు పోడరు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని గుర్తు చేశారు అమరవీరుల స్ఫూర్తితో ఎర్రజెండాను విస్తరించి బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ సభలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు మండల నాయకులు ఏర్పుల రాములు కాత్రాల బిక్షం కాలసాని సాయికుమార్ షేక్ జానీ రవి కోటేశ్వరరావు, సిరాజ్, కృష్ణయ్య ,రవి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులు పంపిణీ

**కెసిఆర్ పథకాలు దేశానికే ఆదర్శం.ఎమ్మెల్యే సండ్ర**

**సొంత ఖర్చుతో లబ్దిదారురాలకి చీర బహుకరణ**

**తల్లాడ మే19 (విజయం న్యూస్)**



తల్లాడ రైతు వేదిక కార్యాలయంలో తల్లాడ మండల పరిధిలో 48 మంది లబ్దిదారులకు మంజూరైన(నలభైఎనిమిది లక్షల ఐదు వేల ఐదు వందల ఆరవై ఏనిమిది రూపాయల)విలువైన కల్యాణలక్ష్మి, శాదీముభారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య శాసన సభ్యులు సత్తుపల్లి పాల్గొని వారి చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం, పేదరికమే గీటురాయిగా, ఈరోజు పెళ్లిళ్లు చేస్తున్నా నిరుపేదలకు ముఖ్యమంత్రి కెసిఆర్ వారికి అండగా 1,00,116/-(లక్ష నూట పదహారు రూపాయలను,) వారికి కుటుంబంలో మేనమామగా అండగా వారికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం చేపట్టినటువంటి ఏ పథకాలు అయినా రాజకీయ కోణంతో కాకుండా పారదర్శకంగా అర్హులు అందరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు సత్తుపల్లి నియోజకవర్గంలో 1000 కోట్ల మేరకు అభివృద్ధి కార్యక్రమలు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలో ప్రతి గ్రామం లో ఈ నెల 27 వ తారీకు నుంచి గ్రామల్లో కార్యకర్తలతో సమీక్షా సమావేశలు జరుపడం జరుగుతుంది. ప్రతి గ్రామం లో జరిగిన అభివృద్ధి గురించి, తెలంగాణ ప్రభుత్వం చేసిన పనులు గురించి ఏ ఏ గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగిందో అది ప్రజలకు వివరించే విధంగా పథకాల బోర్డులను గ్రామాల్లో ఏర్పాటు చేయాలి.తల్లాడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలపాలి మనం అందరం,ఎప్పుడు మీతో ఉండి పని చేసే ప్రభుత్వంను మళ్ళీ ఆశీర్వాదించలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల గుర్తింపుకే పల్లెనిద్ర: బీపీ నాయక్

**తల్లాడ మే19 (విజయం న్యూస్)**



వైరా బిజెపి నాయకులు, యువనేత బిపి నాయకులు నేటి నుంచి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రజా సమస్యలకు ప్రజలు పల్లె గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారి సమస్యల పరిష్కారా మార్గాల అన్వేషణ నిమిత్తం ఈ పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని బీపీ నాయకులు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు రాత్రి సమయంలో అనేక ఇబ్బందులకు గురవుతుంటారని, కనీస అవసరాలు నీరు వైద్యం అందగా అనేక సందర్భాలలో వారు పడుతున్న బాధలను అధికారులకు తెలియజేసి వాటిని తగిన విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.



# సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం

**ఏన్కూరు మే 19 (విజయం న్యూస్)**

ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ మంత్రివర్గ ఆమోదించటం పట్ల శుక్రవారం ఏన్కూరు తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఎం కోటేశ్వరరావు, ఎస్ కే భాషా, జానీ, రామారావు, లాలయ్య, రామకృష్ణ, మదర్ బి, జరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే సండ్ర విస్తృత పర్యటన

## పలు కుటుంబాలకు పరామర్శ

**తల్లాడ మే19 (విజయం న్యూస్)**

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.బిల్లుపాడు పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో వేముల పుల్లయ్య గత కొంత కాలం అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం మరణించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుల్లయ్య భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు హార్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంగన్న పేట గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన తొండపు రాఘవయ్య కుటుంబన్ని పరామర్శించి,వారి కుమారులు రామారావు, బాబురావు కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మిట్టపల్లి గ్రామానికి చెందిన తూము.చిట్టెమ్మ సంవత్సరిక కార్యక్రమంకు హాజరై చిట్టెమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు హార్పించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి.ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా రీలే నిరహార దీక్ష

**తల్లాడ మే19 (విజయం న్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిదిలో ఉన్న 14వ వార్డ్ ఎస్సీ కాలనీ సోమవారము రెవిన్యూ లో సర్వే నంబర్ 83, 91లకు సంబందించిన బల్వతి ఇనాం పట్టా దారుల భూములలో 7ఎకరాల 16కుంటలు సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగించి ఇనామ్ పట్టడారుల వారసులకు ఇవ్వాలని రీలే నిరహార దీక్ష చేపట్టారు. తొమ్మిది మంది మాదిగ ఇనాం పట్టాదారు వారసులు దీక్షలో కూర్చొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి వారి భూములను తిరిగి స్వాధీన పర్చాలని లేని యెడల ఈ దీక్షను మరెంత వృదృతం చేస్తామని ఇనామ్ పట్టాదారు వారసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమల రావు, కొమ్ము రాంబాబు, కర్లకంటి నవీన్, పమ్మి దాసు, కొమ్ము విజయ్, పమ్మి సురేష్, పమ్మీ విజయ్ కుమార్, కర్లకంటి నాగరాజు, మోదుగు రమేష్, పమ్మి మరియమ్మ, కొమ్ము బంగరమ్మ, కొమ్ము సుగుణమ్మ,వెంకటమ్మ, పమ్మి పుష్పమ్మ,, పమ్మి సీతమ్మ , పమ్మి దేవకర్ణ, వివిధ పార్టీల నాయకులు పాల్గోని దీక్షకు సంఘభావం తెలిపారు.

# ప్రతి నెల రూ.4000 నిరుద్యోగ భృతి చెల్లింపు



(మొదటిపేజీ తరువాయి..)

బ్రహ్మరథం పట్టగా మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు అందిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు. యువత భవిత, అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ విధానం. తెలంగాణ విద్యార్థి నిరుద్యోగులకు అండగా ఉండేందుకే యూత్ డిక్లరేషన్ రూపొందించామని తెలుపుతూ.....మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేస్తామని తెలిపారు. అలాగే ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తామని, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పిస్తామని, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్ కల్పన, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు జరుగుతుందన్నారు. ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేశారు. 18 ఏళ్లు పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందిస్తామన్నారు. ప్రతి జిల్లాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, వేల్పుల ప్రసాద్, కృష్ణ, బాబూరావు, పుల్లయ్య, చిన్నబోయిన వెంకటేశ్వరరావు, తోట రాజేష్, హలావాత్ వెంకటేశ్వర్లు, శివశంకర్, దుబ్బాక చందు, పిన్నబోయిన వెంకటేశ్వరరావు, శేషగిరి, రామకృష్ణ, రవీంద్ర, నాగా రాము, కంటే శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు అనుమతితోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని అవిష్కరిస్తాం..

**ట్యాంక్ బండ్ బ్యూటీఫికేషన్ కోసం మాత్రమే విగ్రహ నిర్మాణం**

**విలేకర్ల సమావేశంలో విగ్రహ ప్రతిష్ట కమిటీ బాద్యులు దొడ్డా రవి,శిల్పి ప్రతాప్ వర్మ**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

నందమూరి తారకరామారావు అందరివాడు అని, ఆయన విగ్రహం ఏర్పాటు మనందరి బాధ్యతగా భావించి సహకరించాలని, దయచేసి ఈ అంశంపై రాజకీయం చేయొద్దని విగ్రహ ప్రతిష్ట కమిటీ బాద్యులు దొడ్డా రవి,శిల్పి ప్రతాప్ వర్మ కోరారు. శుక్రవారం ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన



మాట్లాడారు. ఎన్టీఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు ఆశాజ్యోతి, అందరివాడని అన్నారు. ఆయనకు అభిమానులు లక్షల్లో ఉంటారని, ఆయన అభిమానుల కోసం, ఆయనపై ఉన్న అభిమానం కోసం, లకారం ట్యాంక్ బండ్ బ్యూటిషన్ కోసం మాత్రమే విగ్రహాన్ని నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అంతేకాని ఇందులో ఏలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్నారు. ఎవరి మనోభావాలను బాధపెట్టాలనే ఆలోచన లేదని, ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణంలో మార్పులు చేసి కోర్టు అనుమతితో ప్రారంభిస్తామని హామినిచ్చారు. కృష్ణుడి పోలికలు ఉన్నాయంటూ ఆరోపణలు చేసిన నేపథ్యంలో స్వల్ప మార్పులు చేసి విగ్రహాన్ని అవిష్కరిస్తామన్నారు. అభ్యంతరం లేకుండ నెమలి పించం,పిల్లనగ్రోవి తొలగిస్తున్నామని, రాజకీయాలకు,ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధం లేదన్నారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పై కొందరు రాజకీయం చేయడం బాధాకరమన్నారు. మంత్రి అజయ్ కుమార్ కూడా ఇందులో డోనర్ మాత్రమేనని అన్నారు. అన్ని సామజిక వర్గాల నుంచి స్వచ్ఛందంగా డోనర్లు ముందుకు వచ్చారని తెలిపారు. విగ్రహ అవిష్కరణలో కేవలం డోనర్లను మాత్రమే ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేదని, మీడియా తో మాట్లాడిన విగ్రహ ప్రతిష్ట కమిటీ బాద్యులు దొడ్డా రవి,శిల్పి ప్రతాప్ వర్మ, పాల్గొన్న కర్నాటి కృష్ణ,కూరకుల వలరాజు,డోన్ వాన్ రవి,పసుమర్తి రామ్మోహన్,బత్తినేని నాగ ప్రసాద్,జస్వంత్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు విశేష స్పందన

- **ఇప్పటికే 14 వేల మంది నిరుద్యోగులు ఆయా కంపెనీల్లో ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకున్న యువత**
- **140 కంపెనీలలో 8,150 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
- **మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు విశేష స్పందన లభిస్తుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రవేటు,కార్పొరేట్ కంపెనీలో ఉపాధి కల్పించే లక్ష్యంగా నిర్వహించే మెగా జాబ్ మేళా వివరాలు వెల్లడించేందుకు పోలీస్ కమిషనర్ ఈరోజు విలేకర్ల సమావేశం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 21 నగరంలోని ఎస్బీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే జాబ్ మేళాకు జిల్లావ్యాప్తంగా 14 వేల మంది నిరుద్యోగులు ఆయా కంపెనీల్లో ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. విద్యార్హతలకు అనుగుణంగా 140 కంపెనీలలో 8,150 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చినట్లు పెర్కొన్నారు. సుమారు 15 వేల మంది పైగా జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగార్థులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారని తెలిపారు. పదో తరగతి వారి దగ్గర నుంచి డిగ్రీ, పీజీ వరకు చదివిన వారికి కూడా ఉద్యోగ, ఉపాధి కల్పించనున్నారని తెలిపారు. ఎంపికైనవారికి రూ. 10 వేల నుంచి రూ.80 వేల వరకు జీతాలు వచ్చే అవకాశం ఉందని, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఫార్మా, మెడికల్, ఐటీ కంపెనీలతో పాటు బ్యాంకింగ్, సర్వీసెస్, ఎడ్యుకేషన్ రంగాల్లో టెలీకాలర్స్ నుంచి మల్టీ నేషనల్ కంపెనీల వరకు ఈ జాబేళాలో పాల్గొనేలా ఆయా కంపెనీలను ముందుకు వచ్చాయని అన్నారు. ఇంత భారీస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీలు ఖమ్మంజిల్లాలో ఇప్పటివరకు ముందులు రాలేదని, కావున నిరుద్యోగ యువత తన భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. యువత ఉద్యోగ, ఉపాధి పొందాలనే లక్ష్యంగా హెూంగార్డు ఆఫీసర్ నుండి పోలీస్ అధికారుల వరకు గ్రామీణ ప్రాంతాలలో సైతం విస్తృతంగా ప్రచారం చేస్తూ..ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని వారందరినీ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారే కాకుండా నేరుగా హజరై రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని నిరుద్యోగ యువత అయా పోలీస్ స్టేషన్లలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని యువత కూడా జాబ్ మేళా లో పాల్గోనవచ్చని పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. అనేక కంపెనీలు వస్తున్నందున కనీసం 10 బయోడేటాలను తయారు చేసుకుని రాగలరని అభ్యర్థులకు మనవి చేశారు. మీడియా ద్వారా జాబ్ మేళా అవకాశాన్ని సమాజానికి తెలియజేసి అర్హులైన యువత మరింత ప్రోత్సహించాలని మీడియా వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు గణేష్ , భస్వారెడ్డి, రామోజీ రమేష్, రహెమాన్ , ప్రసన్న కుమార్, వేంకటేశ్వర్లు, వెంకట స్వామి, సిఐ తుమ్మ గోపి పాల్గొన్నారు.